

## నా జీవితం జగనన్న తోనే

- ఎమ్మెల్యే తాటిపర్తి

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 20 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 225

# పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా అన్నా క్యాంటీన్





### - సబ్ కలెక్టర్ తో కలిసి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 19): పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్ మళ్లీ ప్రారంభించామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం పట్నంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను ఆయన సబ్ కలెక్టర్ త్రివినాగ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం హయాంలో పేదల ఆకలి తీర్చడం కోసం అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తే జగన్ ప్రభుత్వం వాటిని ఎత్తివేసి పేదల కడుపు కొట్టిందన్నారు. తాము అధికారంలోకి వస్తే తిరిగి అన్నా క్యాంటీన్ల ను తెరుస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో విడతల వారీగా అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తున్నామన్నారు. నాణ్యమైన ఆహారంతో పేదలకు అతి తక్కువ ధరకే అన్నా క్యాంటీన్లో ఆహారం అందిస్తున్నామని తెలిపారు. పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లికార్జున, తాళ్లపల్లి సత్యనారాయణ, జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీ నాథ్, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు, టీడీపీ నాయకులు కౌన్సిలర్ నాని కొండయ్య యాదవ్,నాయకులు కాకర్ల శ్రీనివాసులు, మౌలాలి, మట్టం వెంకటేశ్వర్లు,మొద్దు వెంకటరెడ్డి, ఉడుముల చిన్నపురెడ్డి, పఠాన్ ఇబ్రహీం,నాగూ ర్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### - వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కోరిన బిజెపి యువమోర్చా రాష్ట్ర నాయకులు జీవి రెడ్డి



అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 19) : పశ్చిమ ప్రకాశం జిల్లా అభివృద్ధి,వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయుట,మార్కాపురం మెడికల్ కాలేజి నిర్మాణం , జిల్లాలో దొనకొండ ఇండస్ట్రియల్ క్యారిడర్, కనిగిరి నిమ్స్ పూర్తికి సహకరించమని బీజెవైఎం రాష్ట్ర నాయకులు జీవి రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కు మార్ కి విజ్ఞప్తి చేశారు. యువ మోర్చ రాష్ట్ర ఐటీ కన్వీనర్,విజయ వాడ జిల్లా ఇన్చార్జి జీవి రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని గురువారం మర్యాద పూర్వకంగా విజయవాడ లో కలిసి ప్రకాశం జిల్లాలో జరుగుతున్న పరిణామాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రకాశం జిల్లాను కేంద్ర ప్రభుత్వం వెనకబడిన జిల్లాగా ప్రకటించే విధంగా కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలు పుతూ.. ప్రకాశం జిల్లా ఏర్పడినప్పటి నుంచి పశ్చిమ ప్రకాశం వెనుకబడి ఉండటానికి గల కారణాలు తెలియజేస్తూ, జిల్లా వెనుకబాటు తనం నుండి పశ్చిమ ప్రకాశాన్ని అభివృద్ధి చేయాలంటే వైద్య, విద్యారంగం లో అభివృద్ధి సాధించడానికిమీ సహకారం అవసరమని అలానే. ప్రకాశం జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలైన యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కా పురం, కనిగిరి నియోజకవర్గాల ప్రజలు విద్యా, వైద్య అవసరాల కోసం కర్నూలు, గుంటూరు, ఒంగోలు ప్రాంతాలకు వెళ్లాల్సిన

2లో

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తో భేటీ అయిన బాలినేని



### - జనసేన లో చేరుతున్నట్లు ప్రకటన

(అగ్ని ప్రతినిధి,విజయవాడ) జనసేన అధినేత,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని, ఒంగోలు మాజీ వైకాపా నాయ కులు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం విజయవాడలో కలిశారు. బుధవారం వైకాపా కు రాజీ నామా చేసిన ఆయన గురువారం పవన్ కళ్యాణ్ ను కల వడం,అనంతరం జనసేనలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన జగన్ పైన విమర్శలు చేశారు. ఇక ఆయన ఎప్పుడు పార్టీలో చేరుతారు

2లో

## నా జీవితం జగనన్న తోనే

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (సెప్టెంబర్ 19): నాకు రాజకీయ బిక్ష పెట్టిన జగనన్నతోనే నా రాజకీయ జీవితం ఉంటుందని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. ఒంగోలు మాజీ శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన తీర్థం పుచ్చుకున్న నేపథ్యంలో  తాటిపర్తి పయనం ఎటు అని విలేకరులు ప్రశ్నించగా తనను గెలిపించిన పార్టీకి, గెలుపుకు కారణం అయిన నియోజకవర్గ ప్రజలను ఏనాడు తాను వదిలి వెళ్ళనని స్పష్టం చేశారు. రాజకీయ బిక్ష పెట్టిన జగనన్నను మాత్రం ప్రాణం ఉన్నంతకాలం వదలను అని అన్నారు. తాను మాత్రం జగనన్న శిష్యుడు గానే రాజకీయ చరిత్ర ఉన్నంతకాలం అడుగుజాడలలో నడుస్తానని చిరకాలం ఆయన వెంటే ఉంటానని ఇందులో నియోజకవర్గ ప్రజలు ఎటువంటి అపోహలకు తావివ్వవద్దని ఆయన సూచించారు.తాను మొదటిసారిగా శాసన సభ్యులుగా గెలుపొందింది జగనన్న ఆశీర్వాదాలు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు పెట్టిన బిక్ష మాత్రమే అన్నారు. అటువంటి నాయకుడిని తనకు గుర్తింపు ఇచ్చిన ప్రజలను ఎప్పుడూ మరువనని  శాసనసభ్యులు తెలియజేశారు. ప్రభుత్వం అధికారంలో ఉన్నా లేకున్నా  జగనన్న చూపిన బాటలోనే నడుస్తానని నియోజకవర్గ ప్రజలకు సదా మీ సేవలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నియోజకవర్గ ప్రజలంతా నా కుటుంబ సభ్యులేనని వారి సమస్యలు పరిష్కరిస్తూ భవిష్యత్తు ప్రణాళికను రూపొందిస్తానని ఆయన తెలిపారు.

## మెడికల్ కాలేజీ నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**మొదటి పేజీ తరువాయి**

అవసరం ఉంది అని అన్నారు. ప్రధానంగా వైద్యం కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, మార్కాపురం లోని రాయవరం వద్ద దాదాపు 50 ఎకరాల స్థలాన్ని సేకరించి వైద్య కళాశాల, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం 500 కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించి, నిర్మాణం ప్రారంభమైంది అని తెలిపారు.కానీ దీనిపై అనేక వ్యతిరేక శక్తులుప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు కావున మెడికల్ కాలేజీ నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించి, 2025 విద్యా సంవత్సరం నుండి క్లాసులను ప్రారంభించి మా ప్రాంత అభివృద్ధికి సహకరించండి అని కోరారు.అలానే వెలిగొండ ప్రాజెక్టుని గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వెలుగొండ ప్రాజెక్టుకు త్వరితగతిన పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు.అలానే జిల్లాలో దొనకొండ ఇండస్ట్రియల్ క్యారిడర్ మరియు కనిగిరి లో నిమ్స్ కి సహకరించి జిల్లాలోని యువతకి ఉపాధి కల్పించి వలసలను అరికట్టాలని మంత్రి ని జీవీ రెడ్డి కోరారు.అలానే కూటమిలో భాగంగా జిల్లాలో జరుగుతున్నటువంటి పరిణామాలను అడిగి తెలుసుకుని అలానే అందరితో కలిసి పార్టీనీ బలోపేతానికి కృషి చేయాలని మంత్రి సూచించారు అని జి వి రెడ్డి తెలియజేశారు.

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తో భేటీ అయిన బాలినేని

**మొదటి పేజీ తరువాయి**

అనే అంశంపై చర్చ సాగుతుంది. ఆయన వెంట ఎవరెవరు పార్టీ లో చేరనున్నారు అని ఆరా తీస్తున్నారు.కాగ బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన లో చేరితే,ఆ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు రియాజ్ రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి.అలాగే ఒంగోలు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ ఎలా స్పందిస్తారో చూడాలి.

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :



## అట్టహాసంగా డిసిసి అధ్యక్షుడు సైదా ప్రమాణస్వీకారం

అగ్ని న్యూస్,ఒంగోలు(సెప్టెంబర్ 19) :  పట్టణం లోనీ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం డీసీసీ అధ్యక్షునిగా షేక్ సైదా ప్రమాణస్వీకారం చేశారు. దానికి ముందు ఒంగోలు పట్టణం రంగారాయుడు చెరువు వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సాయి బాబా గుడి వద్ద నుండి గద్దలగుంటలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు జిల్లా వ్యాప్తంగా తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు పాలపర్తి విజేష్ రాజ్, కైపు వెంకట కృష్ణా రెడ్డి ఏర్పాటు చేసిన గజ మాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పార్టీ ఆఫీసులో జరిగిన మీటింగులో మాజీ రాజ్య సభ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన అధికార ప్రతినిధి నర్రెడ్డి తులసి రెడ్డి, షేక్ సైదా చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో షేక్ సైదా మాట్లాడుతూ తనకు ఇంత కీలక బాధ్యతకు అప్ప చెప్పి పీసీసీ అధ్యక్షురాలు  వైయస్ షర్మిలా రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేసారు. తన మీద పెట్టిన బాధ్యతకు పూర్తిగా తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను అని తెలియజేసారు.తులసి రెడ్డి  మాట్లాడుతూ రాష్ట్రంలో షర్మిలా ని ముఖ్యమంత్రిగా అలాగే కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేసుకోవాలి అని పిలుపునిచ్చారు.  ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అధ్యక్షులు తుర్కపల్లి నాగలక్ష్మి, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాలపర్తి విజేష్ రాజ్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, రైతు సంఘం నాయకులు చుండూరు రంగారావు, సీపీఐ వెంకట రావు, మైనారిటీ సంఘం నాయకులు షేక్ రఫీ, లోక్ సత్తా పార్టీ నాయకులు రఫీ, చిలకలూరిపేట కాంగ్రెస్ నాయకులు రాధా కృష్ణ, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉద్దండి మల్లికార్జున, ఉంగరాల శ్రీను , బొడ్డు సతీష్, ప్రసన్న రాజు, యూత్ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్, దరణాసి రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి,  జిల్లా ఉపాధ్యక్షుడు నాయాబ్ రసూల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కైపు కృష్ణా రెడ్డి, బాల కృష్ణ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రీహన్న భాను, ఎన్ఎస్ యుఐ  రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల చంద్ర నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎక్స సర్వీస్ మెన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుమల నాయుడు, రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ ను కలిసిన టిడిపి కౌన్సిలర్లు



అగ్ని న్యూస్,మార్కాపురం(సెప్టెంబర్ 19): మార్కాపురం పురపాలక సంఘానికి నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన నారాయణరావు ని గురువారం తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మున్సిపల్ కౌన్సిలర్లు మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలపై చర్చించారు. కౌన్సిలర్లు నాలి కొండయ్య యాదవ్, వక్కలగడ్డ రమ్య సురేష్, లింగమయ్యలు కమిషనర్ ను కలిసి పట్టణంలో తీవ్రంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను ప్రస్తావించారు.గోవుల మూలంగా ట్రాఫిక్ సమస్య మరింత జటిలం అవుతుంది అని వివరించారు. అలాగే పారిశుధ్యం అధ్వానంగా ఉందని వెంటనే పారిశుధ్యం పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు కమిషనర్ ను దుశ్శాలువ వేసి, పుష్పగుచ్చం అందచేసి సత్కరించారు.

## ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మనాయుడు




అగ్ని న్యూస్, తర్లుపాడు (సెప్టెంబర్ 19) : తర్లుపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా బ్రహ్మనాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో దోర్నాల, గిద్దలూరు తదితర పోలీస్ స్టేషన్లలో పనిచేశారు. పనిచేసిన చోట ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, మంచి అధికారిగా గుర్తింపు పొందారు. తర్లుపాడు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎస్సై బ్రహ్మనాయుడు బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పార్టీల ముఖ్య నాయకులు ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## విజయవాడ వరద బాధితులకు కమలా విద్యాసంస్థల విరాళం



అగ్ని న్యూస్,మార్కాపురం(సెప్టెంబర్ 19) : స్థానిక కమలా విద్యాసంస్థల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయం అందచేశారు. రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదల వలన అతలాకుతులమైన విజయవాడ ప్రాంతం ప్రజలకు సహాయార్థం తమవంతుగా లక్ష రూపాయల చెక్ ను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కి అందజేశారు .ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని ,విద్యార్థులు, ఉపాధ్యాయులు సేవా భావంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కమలా విద్యా సంస్థల కరస్పాండెంట్ పి. పవన్ ప్రిన్సిపల్ పుల్లయ్య ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

# నేనున్నాను ఇబ్బందులు పడవద్దు..




## ఎమ్మెల్యే తాటిపర్తి...

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం,(సెప్టెంబర్19): నియోజకవర్గ ప్రజలకు నేనున్నాను ఏ ఒక్కరు ఇబ్బందులు పడవద్దని యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో గురువారం నియోజకవర్గ నాయకులు ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలను వినతుల రూపేనా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో సైతం నిరంకుశత్వ పాలన జరుగుతున్న విషయాన్ని ప్రజలు కేవలం వంద రోజుల్లోనే తెలుసుకున్నారన్నారు. ఏ నాయకుడైనా ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని అలా కాక పార్టీకి చెందిన వారి మధ్యనే పబ్బం గడుపు కొనడం ఈ పార్టీకి మాత్రమే చెల్లిందన్నారు. అందుకు నిదర్శనంగా కొద్దిరోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పనితీరు కొలమానం అని ఆయన అన్నారు. గత అయిదేళ్లపాటు రాష్ట్రంలో సువర్ణ యుగం నడిస్తే అది కూడా కరోనాలో సైతం జగనన్న తాను ఇచ్చిన ప్రతి హామీని న్యాయబద్ధంగా ప్రజలకు అందజేసిన విషయాన్ని ప్రస్తుతం రాష్ట్ర ప్రజలకు గుర్తు చేసుకుంటున్నారన్నారు. ప్రస్తుతం సూపర్ సిక్స్ పేరిట కూటమితో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మీన మేషాలు లెక్కించడం నిజంగా కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలు వంద రోజులలోనే అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. జగనన్న ఇచ్చిన ప్రతి హామీని సక్రమంగా అమలు చేసి ప్రజల మన్ననలను పొందారన్నారు. ప్రపంచం యావత్తు కరోనాతో ఇబ్బందులు పడుతుంటే వాలంటీర్ల వ్యవస్థను రూపొందించి హామీలను అమలు చేయడానికి వారి సేవలను వినియోగించుకున్నారని వారి ద్వారానే ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారన్నారు. కానీ ప్రస్తుతం ఇచ్చిన హామీలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతున్నారంటే ఈ ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో ఈపాటికి రాష్ట్ర ప్రజలకు అవగతం అయిందన్నారు. నాయకుడు అనేవాడు ప్రాణం పోయినా ఇచ్చిన హామీలను అమలు పరచాలని హామీల అమలు చేయడంలో ప్రకృతి పై భారం పెట్టడంతో పాటు ప్రజలు విరాళాలు ఇవ్వాలంటూ ప్రభుత్వాన్ని ఆదుకోవాలని కోరడం సంపద సృష్టించడం ఇదేనా అంటూ ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో ప్రభుత్వం ఏర్పాటు తదనంతరం అధికార పార్టీ పనితీరు నియోజకవర్గ ప్రజలను భయాందోళనకు గురి చేస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలు కానీ ఉద్యోగులు గాని ఏ ఒక్కరు అధైర్య పడవలసిన అవసరం లేదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు వారి సమస్యలు పరిష్కరించడానికి ముందుగా శాసన సభ్యుడుగా అన్న కూడా మీ కుటుంబ సభ్యుని వలె మీ ముందు ఉంటానని మీ సమస్యలను పరిష్కరిస్తానని మీకు తోడుగా ఉంటానని ఏనాటికైనా కూడా నేను మీ వాడిగానే ఉంటాను అంటూ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం భారీగా హాజరైన నియోజకవర్గ నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడారు. సత్వరమే వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామవత్ అరుణబాయి, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదురి విజయభాస్కర్,మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి తోపాటు ఐదు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 2025 మార్చి లోగా గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి



- హౌసింగ్ ఏఈ పి. నిర్మల్ బాబు

అగ్నిన్యూస్,తర్లుపాడు(సెప్టెంబర్19): మండలంలో 2019 - 2024 మధ్యకాలంలో మంజూరైన గృహాలను ప్రతి ఒక్క లబ్ధిదారుడు గృహ నిర్మాణంపూర్తి చేసుకోవాలని కూటమి ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రజల శ్రేయస్సే ముఖ్యమని భావించి లబ్ధిదారులకు మంచి సదవకాశం కల్పించిందని మండల హౌసింగ్ ఏఈ నిర్మల్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఈ మాట్లాడుతూ మండలంలో మొత్తం 918 గృహాలు మంజూరయ్యాయని ఇందులో 515 గృహాలు పూర్తకాగా, మిగిలినవి అసంపూర్తిగా ఉన్న గృహలబ్దిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని,అసంపూర్తిగా ఉన్న గృహాలు పూర్తి చేసుకున్నట్లయితే వారికి రావాల్సిన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మండలంలోని ప్రతి గృహ లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అండగా ఉంటాను అధైర్య పడవద్దు



- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్19):నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటాను ఏ ఒక్కరు అధైర్య పడవద్దని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పుల్లల చెరువు మండలం అక్కపల్లె తండాలో టిడిపి శ్రేణుల దాడిలో తీవ్రంగా గాయపడి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే గురువారం పరామర్శించారు. దాడులలో అక్కపాలెం తండాకు చెందిన వైసిపి సానుభూతిపరులు వడిత్య వర్షాబాయి బ్రహ్మనాయక్ టిడిపి శ్రేణులు దాడి చేసి గాయపరిచారు. వారు ప్రస్తుతం ఎర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారిని పరామర్శించారు.స్థానిక వైద్యులతో వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.వారికి సక్రమమైన వైద్యం అందించాలని కోరారు.ఆయన వెంట రామావత్ అరుణావాయి ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్ జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్ మాజీ ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి లతోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రూ.120 కోట్లతో పొదిలి పట్టణమునకు ఇంటింటికి పైపులైను



- ఎమ్మెల్యే కందుల

అగ్నిన్యూస్,పొదిలి(సెప్టెంబర్19):పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి గురువారం రెండు నూతన బస్సులను ప్రారంభించారు. అనంతరం తానే స్వయంగా బస్సును ఆర్టీసీ బస్టాండ్ నుండి పెద్ద బస్టాండ్ మీదుగా తిరిగి ఆర్టీసీ బస్టాండ్ వరకు బస్సు ను నడిపారు.అనంతరం నగర పంచాయతీ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పొదిలి పట్టణమునకు 120 కోట్ల రూపాయలతో ఇంటింటికి పైపులైన్ త్వరలోనే పూర్తి చేస్తామని, పక్క ప్రణాళికతో పట్టణంలో ప్రతి రోడ్డును సిసి రోడ్డుగా మారుస్తామని, 2.5 కోట్ల రూపాయలతో ఫైర్ స్టేషన్ ను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.పొదిలి పట్టణంలో త్వరలోనే ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి ఎంకరోచ్మెంట్స్ ద్వారా రోడ్ల విస్తరణ చేపడతామని ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా దీనికి సహకరించి పొదిలి పట్టణమును సుందరంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పక్క ప్లాన్ తో నిందితులను పట్టుకున్న ఎస్సై అనిల్ కుమార్ బృందం




అగ్నిన్యూస్,పెద్దారవీడు(సెప్టెంబర్19): పోలీస్ అంటే ధైర్యం.. పోలీస్ అంటే ధీమా.. పోలీస్ అంటే రక్ష.. శాంతి భద్రతల పరిరక్షణకై పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తుంటారు. అరాచక శక్తుల నుండి సామాన్యులను రక్షిస్తుంటారు. అదే సమయంలో తేడా గాళ్ల తాట తీస్తారు. ఇలాంటి కోవకే చెందిన సంఘటన ఒకటి పెద్దారవీడు మండలం రాజంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. జిల్లా వ్యాప్తంగా సంచలనం అయిన ఈ సంఘటనలోని .. నిందితులను పట్టుకోవడంలో పెద్దారవీడు ఎస్సై అనిల్ కుమార్ బృందం విజయం సాధించారు.వివరాలు ఇలా ఉన్నాయి. కర్రల సమరాన్ని తలపించిన భూ వివాదం పెద్దారవీడు మండలం రాజంపల్లి పొలాల్లో కర్రల దాడిలో గాయపడిన బాధితులు మార్కాపురం వైద్య శాలలో చికిత్స పొందు తున్నారు.సత్యానారాయణ రెడ్డి, నరసింహారెడ్డి, అల్లూరెడ్డిలు కర్రలతో దాడికి దిగగా ఈ దాడిలో కంచర్ల చెన్నకేశవులు, కంచర్ల అంజమ్మ, చరణ్, రామాంజ నేయులు, రాములమ్మ తోపాటు మరొకరికి గాయాలైన అయిన విషయం అందరికీ తెలిసినదే.. దీనిపైన పోలీసులు కేసు నమోదు చేసి ముమ్మర దర్యాప్తు చేపట్టిరు.. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పి.నాగరాజు , ఎర్రగొండపాలెం సిఐ పర్యవేక్షణలో పెద్దారవీడు ఎస్ఐ అనిల్ కుమార్ తన సిబ్బందితో ప్రత్యేక బృందంగా ఏర్పడి ముద్దాయిలను తేదీ 18 వ తేదన అరెస్టు చేసి, ఈ రోజు 19 వ తేదిన కోర్టు వారు ముందు హాజరు పరిచారు. పెద్దారవీడు పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకోవడంతో వారిని మండల ప్రజలు అభినందించారు.అయితే దాడికి పాల్పడిన వారిలో ఒకరైన ఏర్వ. అల్లురి రెడ్డి గ్రామంలో ఘర్షణలకు పాల్పడుతూ గ్రామస్తులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు అని గ్రామస్తులు వాపోతున్నారు.గత శ్రీరామనవమి పండుగ నాడు నలుగురి తల పగలకొట్టిన కేసులో నిందితుడు. ఇతనికి మండల మాజీ ప్రజా ప్రతినిధి అండ దండలు మెండుగా ఉండడంతో మరింతగా రెచ్చిపోతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# బోర్లకు మరమ్మతులు చేయించి నీటి కొరత లేకుండా చూస్తాం



## - బోర్లను పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ డిఈ నవ కిషోర్

అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 19): మండల కేంద్రంలో భూగర్భ జలాలు ఎండిపోయి, కొన్నిచోట్ల మోటర్లు మరమత్తులకు గురై నీటి కొరత ఏర్పడటంతో యర్రగొండపాలెం ఆర్డబ్ల్యూఎస్ డిఈ, నవ కిషోర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, భ్రమరాంబికా దేవి, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, గురువారం నాడు స్థానిక ఎస్సీ పాలెం లోని ఎస్సీ పాలెం లోని మూడు బోర్లను పరిశీలించారు. భూగర్భ జలాలు ఎండిపోవడంతో నూతనంగా ఎన్ని పైపులు వేసినప్పటికీ నీరు తక్కువగా వస్తుండటంతో స్థానికులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ క్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ మరమ్మతులు చేయించి నీటిని అందించడానికి ప్రయత్నిస్తామని తెలియజేశారు. అదే విధంగా ఫారెస్ట్ అతిథి గృహం కు వెళ్లే దారిలో గల రెండు బోర్లను పరిశీలించారు. నూతనంగా ఎస్సీ మాల పాలెం లో వేసిన బోర్ ను పరిశీలించి పైపులైను వేయించినట్లయితే కొంతమేర నీటి కొరత తగ్గుతుందని తెలియజేశారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ నీటి కొరత ఏర్పడిన ప్రదేశాలలో ప్రస్తుతం నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నామని గ్రామపంచాయతీ సిబ్బంది, మిద్దె రంగస్వామిని, పందిటి కిరణ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది శేషిరెడ్డి,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా స్కూల్ గేమ్స్ ప్రారంభం




అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 19): గజ్జలకొండ గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి క్రీడా పోటీలు 19, 20 తేదీలలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో 15 ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు 350 కి పైగా అథ్లెటిక్స్, స్పోర్ట్స్ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డా రామాంజనేయ రెడ్డి, ఎస్ ఎం సి చైర్మన్ జే. కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు ఎన్ .వెంకటేశ్వర రెడ్డి, చిలకల అశోక్ రెడ్డి, దాతలుబి. రామారావు ,పి వి ఎస్ రాయప్పారావు, తలపాటి సుధాకర్, మండల క్రీడ సమన్వయకర్త పి. బాబు రావు, ఏ వెంకటస్వామి, స్కౌట్ మాస్టర్ వలపపూరి కొండయ్య పాల్గొన్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth
20 శుక్రవారం , సెప్టెంబర్ 2024

## తుమ్మల బయలు గూడెం నందు వైద్య శిబిరం



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల(సెప్టెంబర్ 19): పెద్ద దోర్నాల మండల పరిధిలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ యం.యగ్నిక్ ఆధ్వర్యంలో గురువారం తుమ్మల బయలు గూడెంలో వైద్య శిబిరము నిర్వహించారు. జ్వరము, జలుబు, దగ్గుతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయటం జరిగినది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని ,వ్యక్తి గత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత ను కూడా పాటించాలని తెలియజేశారు. స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాల ను సందర్శించి చిరు వ్యాధులతో బాధ పడుతున్న విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేసి మందులు ఇవ్వడంతో పాటు విద్యార్థులకు ఆరోగ్య విద్యను అందించడం జరిగింది. వంటశాలను పరిశీలించి తగు సూచనలు చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్ వై,కే. సత్యనారాయణ రెడ్డి,కే. పద్మావతి,వైద్య సిబ్బంది ఏ. భరత్ భూషణ్, యం. నాగలక్ష్మి, బి.సుబ్బాయమ్మ, పాఠశాల ఉపాధ్యాయు లు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు స.హ చట్టం 2005 పై అవగాహన కార్యక్రమం



### - ఏ ఓ డి. జవహర్ లాల్ నాయక్

అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల(సెప్టెంబర్ 19): శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం -2005 పైనఅవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమం మండల స్థాయి అధికారులకు మరియు రైతులకు మధ్యాహ్నం 2.30 గంటలకు ఎంపీడీఓ ఆఫీస్, దోర్నాల నందు నిర్వహించడం జరుగుతుంది.కావున అందరు అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.








# మొదలైన వైసీపీ ప్రక్షాళన

## - తాటిపర్తి కి జిల్లా బాధ్యతలు నిజమేనా...!

అగ్నిన్యూస్,ఒంగోలు(సెప్టెంబర్19): ఒకప్పుడు ప్రకాశం జిల్లా వైసిపికి కంచుకోట జిల్లా అని... కానీ గత సార్వత్రిక ఎన్నికల్లో అధికారం పోయినప్పటి నుంచి తిరిగి బలం పుంజుకోవడంపై పార్టీ అదిష్టానం ఫోకస్ పెట్టింది.క్షేత్ర స్థాయి లో పార్టీ ప్రక్షాళన చేపట్టింది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పార్టీ స్థితి గతులపై అధ్యక్షుడు సీఎం జగన్ పలు నివేదికలు అందుకున్నారు. తాజాగా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన పార్టీలో చేరబోతున్న సందర్భంగా పార్టీ ప్రక్షాళనను కూడా ప్రారంభించారు. ఈ విషయంపైనే ప్రకాశం జిల్లా నేతలతో కీలక సమావేశం ఏర్పాటుచేసి ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించనున్నారని సమాచారం. జిల్లాలో దర్శి,ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గాలలో వైసిపి విజయం సాధించింది. అయితే దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తల్లి బూచేపల్లి వెంకాయమ్మ జడ్పీ చైర్మన్ గా పనిచేస్తున్న నేపథ్యంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు జిల్లా బాధ్యతలు అప్ప చెప్పనున్నారని రాజకీయ వర్గాల సమాచారం. అంతే కాకుండా గతంలో జిల్లా వ్యవహారాలు చూస్తున్న మాజీ ఎంపీ వైవీ. సుబ్బారెడ్డి రాష్ట్రస్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో తాటిపర్తికి కలిసొచ్చిన అంశంగా చెప్పుకోవచ్చును. బాలినేని వ్యవహార శైలితో సీరియస్ గా ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. పార్టీ ప్రక్షాళనను ప్రకాశం జిల్లా నుంచే ప్రారంభించారు. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుత మాజీ మంత్రి బాలినేని కి అనుకూలంగా ఉండే నేతలపై పార్టీ వేటు వేయడానికి సిద్ధంగా ఉన్నట్టు సమాచారం.పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిని ఎంత పెద్ద నాయకుడైనా వదిలి పెట్టే ప్రసక్తే లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని జగన్ హెచ్చరిస్తున్నారు.అయితే మంచి వాగ్దాటి, అందరినీ కలుపుకొనిపోయే తత్వం గల తాటిపర్తి చంద్రశేఖర్ కి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్తే జిల్లాలో వైసిపి పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తారని నాయకులు అభిప్రాయ పడుతున్నారు .

## మహిళలు స్వీయ రక్షణ పై అవగాహన కలిగి ఉండాలి



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 19): స్థానిక రెడ్డి మహిళా కళాశాలలో గురువారం వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అనుబంధ సంస్థ వాసవి జాగృతి క్లబ్ మార్కాపురం బ్రాంచ్ వారి అధ్వర్యంలో మోటివేషనల్ ట్రైనర్ సర్టిఫికెట్ కోచ్ నారాయణం తులసి స్వప్న గుడ్ టచ్, బాడ్ టచ్, లవ్ అండ్ అట్రాక్షన్ గురించి విద్యార్థినులకు వివరించారు. ఈ రోజులలో మహిళలందరికీ సెల్ఫ్ డిఫెన్స్ చాలా అవసరం అని వివరించి ఆత్మస్థైర్యాన్ని, మానసిక ధైర్యాన్ని పెంచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బాలినేని వెంటే మా పయనం




## - మాజీ డి ఆర్ డి యు సి మెంబర్ యం ఎన్ రెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 19):ప్రకాశం జిల్లా టైగర్, మేమందరం ముద్దుగా పిలుచుకునే వాసన్నా!ఏ పార్టీలో ఉన్నా కూడా ఆయన వెంటే మా పయనం అని మాజీ డి ఆర్ యు సి మెంబర్ ఎం.ఎన్.రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యం ఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా రాజకీయాలను శాసించే నాయకుడిని పనిగట్టుకొని మరి లేనిపోని విమర్శలు చేయడం అది మీ స్థాయి కాదని పేదల కోసం,తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎంత దాకా అయినా పోయే గొప్ప నేత బాలినేని శ్రీనివాసరెడ్డి అని తెలిపారు. ఆయన ఏ పార్టీలో ఉన్న కూడా ఆయన వెంట మాలాంటి నాయకులు కార్యకర్తలు అందరూ నడుస్తామని, ఆయన మాట మాకు శిలాశాసనం అని తెలిపారు. కొంతమంది వ్యక్తులు ఆయనపై బురదజల్లడం దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని తెలిపారు.

# దసరా సెలవులు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

అగ్ని న్యూస్, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించింది. అక్టోబర్ 2 నుంచి 14 వరకు పాఠశాలలకు సెలవులు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 15న తిరిగి స్కూళ్లు ప్రారంభమవుతాయి.



# శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ పాలకమండలి రాజీనామా

అగ్ని న్యూస్,మార్కాపురం(సెప్టెంబర్ 19) : పట్టణ ఇలవేల్పు శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పాలకమండలి సభ్యులు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ట్రస్టు బోర్డు చైర్మన్ పెనుగొండ కేశవరావు తో పాటు ఎనిమిది మంది మెంబర్లు రాజీనామాలు చేసినట్లు ఆలయ అధికారులు స్పష్టం చేశారు.వైసీపీ ప్రభుత్వం లో కొలువు తీరిన ఈ పాలకమండలి, ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం తో రాజీనామా చేయాల్సి వచ్చింది. నిజానికి రెండు నెలల ముందే రాజీనామా చేయాల్సి ఉన్నా,ఆలయ అభివృద్ధి పనులు, దాతలు ఇచ్చిన విరాళాల లెక్కలు సరి చూసుకుని, ప్రస్తుతం ప్రభుత్వ అనుకూల వ్యక్తులకు అప్పచెప్పడంలో ఆలస్యం అయినట్లు సమాచారం. అన్ని వ్యవహారాలు క్లియర్ అయ్యాక తాజాగా పాలకమండలి సభ్యులు మూకుమ్మడిగా రాజీనామా చేశారు.త్వరలోనే నూతన పాలక మండలి ఏర్పాటు చేసే అవకాశం ఉంది.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)